మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలి

కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట కమాన్, ఆగస్టు 16 : గురుకుల విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం పెట్టాలని కలెక్టర్ మనుచౌదరి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు సూచించారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడక మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో కలియతిరిగారు. ఏమైనా సమస్యలు ఉన్నా యా, విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య ఎంత అని ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నా రు. విద్యాలయానికి వచ్చే రహదారి, ప్రహరీ నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 15 బ్రాతూ మ్,15 మరుగుదొడ్లు నిర్మించాలని, విద్యాలయం ఆవరణలో విద్యుత్ దీపాలు అమర్చాలని ప్రిన్సిపాల్ మాధవికి సూచించారు. విద్యాలయానికి రోడ్డు, ప్రహరీ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మరుగుదొడ్లు, బ్రాతూమ్‌ల నిర్మాణానికి, విద్యాలయ ఆవరణలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం డార్మెటరీని సందర్శించి విద్యార్థుల వంటకు ఉపయోగిస్తున్న బియ్యం, కూరగాయలు, పప్పులు, కోడిగుడ్లు ఇతర వంట సామాన్లతో పాటు పరిశ్రుభతను పరిశీలించారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించా రు. పరిసరాలను పరిశ్రుభంగా ఉంచుకోవాలన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ మనుచౌదరి

తహసీల్దార్ హరికిరణ్‌కుమార్, ఎంపీడీవో మురళీధర్‌శర్మ, షఫీ ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతోనే రోగాలు దూరం

హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 16: పరిసరాల పరిశుభ్రతోనే రోగాలను దూరం చేయవచ్చని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పట్టణంలోని 15వ వార్డులో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాతసామన్లలో నిల్వ ఉన్న వర్షపు నీటిని పారబోయించారు. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవనే విషయాన్ని ఇంటింటా అవగాహన కల్పించారు. చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని, తడిచెత్తతో ఇంట్లోనే ఎరువు తయారుచేసి మొక్కలకు వేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవికుమార్, వార్డు అధికారి సాంబరాజు, జవాన్లు సారయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

గోలెంలో నిల్వ ఉన్న వర్షపు నీటిని పారబోస్తున్న చైర్‌పర్సన్ రజితావెంకన్న

చేర్యాలలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

చేర్యాల, ఆగస్టు 16 : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ పనుల పై సామాజిక తనిఖీ ప్రజావేదిక ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్ అలీ నిర్వహించారు.అడిషల్ డీఆర్‌డీవో బాలకృష్ణ, ఏపీడీ శివాజీ, అబుండ్స్‌మెన్ ఆరీఫ్, సోషల్ ఆడిట్ రిసోర్స్ పర్సన్ గంగరాజు, ఎస్‌టీఎం దత్తు తదితరులు సమక్షంలో ప్రజావేదిక కొనసాగింది.ఈ సందర్భంగా మండలంలోని 18 గ్రామాల్లో జరిగిన ఏప్రిల్ 23 నుంచి మార్చి 24వరకు జరిగిన రూ.3కోట్ల75లక్షలతో నిర్వహించిన సోషల్ ఆడిట్ ఆడిట్ నిర్వహించింది. ఉపాధిహామీ పనుల పై ఆయా గ్రామాల వారీగా సిబ్బంది క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించి 15వ విడత సామాజిక తనిఖీ నివేదికను సభ్యులు సమర్పించారు.ఉపాధిహామీ పనులతో పాటు పెండింగ్ పనులు, కూలీలకు డబ్బుల చెల్లింపులు తదితర వాటి పై ఆయా గ్రామాల్లో విచారణ చేపట్టిన బృందం సభ్యులు గ్రామాల వారీగా ప్రజావేదికలో అధికారులు,ఫీల్డ్ అసిస్టెంట్లు ముందు చదివి వినిపించడంతో పాటు వారు నమోదు చేసిన పత్రాలతో తయారు చేసిన నివేదికను అందజేశారు. ఏపీవో మంజుల, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిసెంట్లు, రైతులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సిబ్బంది

రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలి

నంగునూరు, ఆగస్టు 16 : కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని మెదక్ ఎంపీ రఘునందర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం నంగునూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయం గురించి సీఎం రేవంత్ రెడ్డికి తెలుసో తెలియదో కానీ ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్నారు. రుణమాఫీపై సీఎం గొప్పలు చెప్పుకుంటున్నారు తప్పా ఏ గ్రామంలో కూడా రైతులకు 50 శాతం రుణమాఫీ కాలేదన్నారు. తక్షణమే అధికార యంత్రాంగాన్ని గ్రామాలకు పంపి రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరించి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, సీనియర్ నాయకులు తుంగ కనకయ్య, పేరాల తిరుపతిరావు, పరమేశ్వర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రజినీకర్‌రెడ్డి ఉన్నారు.

నంగునూరు వేంకటేశ్వర ఆలయంలో ఆశీర్వచనం తీసుకుంటున్న మెదక్ ఎంపీ

సిద్దిపేట టౌన్‌లో..

సిద్దిపేట టౌన్,ఆగస్టు 16 : సిద్దిపేట మోహినీపూర వేంకటేశ్వర స్వామిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు దంపతులు శుక్రవారం రాత్రి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎంపీకి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.రఘునందన్‌రావు దంపతులు స్వామివారికి ప్రూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నరేశ్,నాయకులు ఉన్నారు.

అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

సిద్దిపేట, ఆగస్టు 16 : అకాల వర్షం కారణంగా మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి కమిషనర్ ప్రేరణ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు తప్పనిసరిగా తమ పరిధిలోని వార్డుల్లో పర్యటిస్తూ పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. పట్టణంలో ఎక్కడైనా నీరు నిలిస్తే వెంటనే తొలిగించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల వద్ద ఉన్న ఫుట్‌పాత్ కింద ఉండే చూట్ డ్రైన్‌లను సైతం మట్టి, చెత్త ఉంటే తొలిగించాలన్నారు. ఎక్కడైనా యూజీడీ సమస్యలు వచ్చినా వెంటనే సంబంధిత సిబ్బంది సైతం తక్షణమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. సిద్దిపేట పట్టణంలోని శిథిలావస్థకు చేరిన గృహాల్లో ఎవరు కూడా నివాసం ఉండకూడదన్నారు.

టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కమిషనర్ ప్రేరణ

బ్యాంకుల్లో రుణసౌకర్యం కల్పించాలి

సిద్దిపేట, ఆగస్టు 16 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాల్లో ఉన్నటువంటి మహిళలకు వివిధ వ్యాపారాల నిమిత్తం రుణ సౌకర్యం కల్పించాలని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ ప్రేరణ కోరారు. కమిషనర్ అధ్యక్షతన మెప్మా సిద్దిపేట పట్టణస్థాయి బ్యాంకర్స్ సమావేశం శుక్రవారం సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. సిద్దిపేట పట్టణంలో 128 మంది మహిళలకు వ్యక్తిగతంగా 12 రకాల వ్యాపారాలకు, గ్రూప్ వ్యాపారాల కింద పది రకాల వ్యాపారాలు నిర్వహించుకోవడానికి దరఖాస్తులు సిద్దిపేట మెప్మా విభాగంలో స్వీకరిస్తామని తెలిపారు. ఇట్టి దరఖాస్తులు బ్యాంక్ అధికారులతో పరిశీలించి అన్ని అర్హతలు ఉన్న మహిళలకు రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు.జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు, టీఎంసీ సాయికృష్ణ, సీవోలు రమ్య, జ్యోతి, ఆర్పీలు, సిద్దిపేటలోని 32 బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలి

మాట్లాడుతున్న టీపీటీఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకుడు తిరుపతిరెడ్డి

సిద్దిపేట కమాన్, ఆగస్టు 16 : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకుడు జి.తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ పోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యకర్తల సమావేశం ఉపాధ్యాయ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి ఎస్‌జీటీ ఉపాధ్యాయులతో ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపాలన్నారు. ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పోపీఎస్ఎస్‌ను పునరుద్ధరించాలన్నారు. జిల్లా అధ్యక్షులు విజయేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, రాష్ట్ర కౌన్సిలర్లు కేశవ రెడ్డి, జానకి రాములు, జిల్లా నాయకులు శివాజీ, నర్సింహారెడ్డి, రామ్‌రెడ్డి, మల్లేశం, సత్యకృష్ణ, నరేందర్, బాబురెడ్డి, బాల్‌రెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

'రాజీనామా గురించి మాట్లాడే అర్హత సీఎంకు లేదు'

సిద్దిపేట,ఆగస్టు16: పంట రుణమాఫీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు రజనీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రంగధాంపల్లి తెలంగాణ ఆమర వీరుల స్థూపం వద్ద నాయకులు బెల్లంకొండ వెంకట్, సామల్ల సాయిప్రేమ్‌లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజీనామల గురుంచి మాట్లాడే నైతిక అర్హత సీఎం రేవంత్‌రెడ్డి లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజలు ఆడిగిన ప్రతీసారి రాజీనామాలు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీది, హరీశ్‌రావుది అన్నారు. రుణ మాఫీ చేస్తానన్నది రూ.31వేల కోట్లు ..చేసింది రూ.17,869 కోట్లు అన్నారు. చీము నెత్తురు ఉంటే ఆరు గ్యారెంటీలు, 420హామీలను అమలు చేసి హరీశ్‌రావు రాజీనామా గురించి మాట్లాడాలన్నారు. దమ్ముంటే హామీలను అమలు చేయాల న్నారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేసే నాయకుడు హరీశ్‌రావు అన్నారు.

నంగునూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణరావుపేటలో...

నారాయణరావుపేట, ఆగస్టు 16: తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి మాజీ మంత్రిహరీశ్‌రావు అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య అన్నారు. నారాయణరావుపేటలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రిహరీశ్‌రావును ఇష్టం వచ్చినట్లు తిడితే సంహించేదిలేదని హెచ్చరించారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేస్తానని మోసం చేసిన వ్యక్తి సీఎం రేవంత్‌రెడ్డి అని, ఎన్నికలో సమయంలో రైతులకు రుణమాఫీ, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి ప్రజలను, రైతులను మోసం చేశారన్నారు. తక్షణమే ఇచ్చిన హామీలు ఆమలు చేయాలని వారు కోరారు. సమావేశంలో నాయకులు కిషన్, అక్బర్, బాలయ్య, సాయి,తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు

రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి.

నంగునూరు,ఆగస్టు 16: రైతులకు మాట ఇచ్చి తప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనగోని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లా వైరాలో మాజీ మంత్రి హరీశ్‌రావు పై సీఎం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. అనేక కొర్రీలు పెట్టి రైతులకు మొండి చేయి చూపుతున్నారని వారు ఆరోపించారు. ఆగస్టు 15లోగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాని కాంగ్రెస్ పార్టీ ఇవ్వాళ హరీశ్‌రావును రాజీనామా చేయుమనడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. జిల్లాలో ఉన్న రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయకుండా మొత్తం చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నదని విమర్శించారు. ఇప్పటికి చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా రుణమాఫీ కాని చాలామంది రైతులు ఉన్నారన్నారు. ఇకనైనా ఎలాంటి షరతులు లేకుండా అందరికీ రుణమాఫీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఎడ్ల సోంరెడ్డి, రాగుల సారయ్య, కిష్టారెడ్డి, పురందర్, రాజు, నాగేంద్రం, సిద్దూ, మహేందర్. బాల పోశయ్య. తిరుపతి, వేణు, మల్లేశం, కనకరెడ్డి ఉన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

సిద్దిపేట,ఆగస్టు16: పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని హైస్కూల్ మైదానం నుంచి పాత బస్టాండ్ వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలన్నారు. సిద్దిపేట ఉస్మానియా యూనివర్సిటీ సబ్ క్యాంపస్ హాస్టల్ విద్యార్థులకు మెస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

సిద్దిపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కస్తూర్బా విద్యార్థినులతో మాట్లాడతున్న అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్

వర్గల్,ఆగస్టు16: సీజనల్‌వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ అన్నారు. శుక్రవారం వర్గల్ మండలకేంద్రంలోని ప్రభుత్వప్రాథమికవైద్యశాలను రరాష్ట్ర వైద్యారోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ వాణితో కలిసి ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా దవాఖానలో ప్రజలకు అందుతున్న సేవలను ప్రభుత్వ వైద్యాధికారి హరితను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపట్ల వైద్యపరంగా చేపడుతున్న చర్యలను ముఖ్యంగా డెంగీ,మలేరియా, వైరల్ జ్వరాలు, ఇతర వ్యాధులకు సంబంధిత విషయాలపై మాట్లాడారు. అనంతరం దవాఖానలో రక్తనిధిని కేంద్రాన్ని పరిశీలించారు.మందుల పంపిణీ, రోగనిర్ధారణ పరీక్షలు జాతీయ,రాష్ట్రస్థాయి వైద్యనిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూడాలన్నారు.సీజనల్‌వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తమయ్యేలా ఇంటింటికీ సర్వే నమోదును చేయాలన్నారు.

కేజీబీవీని సందర్శించిన అదనపు కలెక్టర్

వర్గల్ ప్రభుత్వ దవాఖానాను సందర్శించిన తర్వాత జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అకస్మికంగా మండలకేంద్రంలోని కేజీబీవీని సందర్శించారు. పాఠశాలలో వసతులు,సమస్యలపై ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న చర్యలు, సదుపాయాలు, భోజనం,డైనింగ్‌హాల్, పరిసరాల పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యలపై మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. డీఎంహెచ్‌వో,డీఎంఈ, డీపీఎల్‌వో,ఎంపీడీవో,తహసీల్దార్,సివిల్‌సర్జన్ పాల్గొన్నారు.

చేర్యాల మున్సిపాలిటీలో డ్రైడే

చేర్యాల, ఆగస్టు 16 : మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిల్వ ఉన్న నీటిని తొలిగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రం చేశారు.అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణీశ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు.ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించుకోవాలని, నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం, మంగోలు చంటి, ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, జూబేదాఖ తూన్‌ఎక్బాల్, యాట కనకమ్మయాదగిరి, తుమ్మలపల్లి లీలాసంజీవులు, ముస్త్యాల తారయాదగిరి, ఉడముల ఇన్నమ్మభాస్కర్ రెడ్డి, సందుల సురేశ్, కమిషనర్ నాగేందర్, మున్సిపల్ అధికారులు ప్రభాకర్, కృష్ణ, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వార్డుల్లో డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్న చేర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్

ఆకునూరులో పర్యటించిన డీఎల్‌పీవో

చేర్యాల, ఆగస్టు 16 : మండలంలోని ఆకునూరులో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేక అంటువ్యాధులు, విష జ్వరాలు, డెంగీ వ్యాధికి ప్రజలు గురవుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్‌రెడ్డి శుక్రవారం గ్రామంలో పర్యటించారు. వివిధ వార్డుల్లో పర్యటించి డ్రైనేజీలతో పాటు పారిశుధ్య పనులను పరిశీలించి గ్రామ కార్యదర్శిపై తీవ్ర ఆగ్రహ వ్యక్తం చేశారు.గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు చేపట్టాలని, గ్రామం మొత్తం క్లీన్ అండ్ గ్రీన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.గ్రామంలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు, ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా చేపట్టిన నిర్మాణాలు సైతం డీఎల్‌పీవో దృష్టికి వచ్చినట్లు స్థానికులు తెలిపారు.

ఆకునూరులో డ్రైనేజీలను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో మల్లికార్జున్‌రెడ్డి

ఉద్యోగులకు సన్మానం

చేర్యాల, ఆగస్టు 16 : ఇటీవల ఎస్ఏ, పీఎస్‌హెచ్‌ఎంలుగా ఉద్యోగోన్నతి పొందిన గౌడ ఉద్యోగులను పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం గౌడ ఎంప్లాయీస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉద్యోగోన్నతి చిర్ర యాదగిరిగౌడ్, వెంకటేశ్వర్లు, బొమ్మకంటి శ్రీనివాస్, అంబటి సిద్ధయ్య, ముసిని వేణుగోపాల్ సన్మానం పొందిన వారిలో ఉన్నా రు.అనంతరం పలువురు మాట్లాడుతూ సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి ప్రభు త్వం అధికారికంగా జరపనుండడం గౌడ జాతి గర్వించదగ్గ విషయమన్నారు.చేర్యాలలో పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ఠకు గౌడన్నలు సిద్ధంకావాలని, గౌడలకు అన్ని విధాలుగా గౌడ ఎంప్లాయీస్ సర్వీస్ సొసైటీ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.

ఉద్యోగోన్నతి పొందిన ఉద్యోగులను సన్మానిస్తున్న ప్రతినిధులు

బంద్ విజయవంతం

చేర్యాల, ఆగస్టు 16 : బంగ్లాదేశ్‌లో హిందువులు, హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులు, మరణకాండకు నిరసగా శుక్రవారం చేర్యాలలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతంగా ముగిసింది.బంద్ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.వ్యాపార, వాణిజ్య,విద్యా సంస్థలు బంద్‌ను పాటించాయి.

చేర్యాలలో బంద్ సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న వీహెచ్‌పీ నాయకులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

కొమురవెల్లి, ఆగస్టు 16 : మండలంలోని గురువన్నపేటకు చెందిన జిల్లా సాయిలు, జిల్లా చామంతి, జిల్లా గణేశ్ అనారోగ్యంతో గత సంవత్సరం దవఖానలో చికిత్స పొందారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాధితుల చికిత్స విషయం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎండీ.అర్షద్‌అలీ నాటి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్లాడు. దీంతో బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఆయన బాధిత కుటుంబ సభ్యులకు అందజేశాడు.

కొమురవెల్లి: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు అర్షద్‌అలీ

రఘోత్తంపల్లిలో ..

దుబ్బాక,ఆగస్టు16: మండలంలోని రఘోత్తంపల్లిలో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయని బీఆర్ఎస్ సినీయర్ నాయకుడు, మాజీ సర్పంచ్ నారాగౌడ్, రవీందర్‌రెడ్డి అన్నారు.

ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

కొమురవెల్లి, ఆగస్టు 16 : కొమురవెల్లి గ్రామ శివారులో గంజాయి సేవిస్తున్న ముగ్గురిని కొమురవెల్లి ఎస్సై లింగంపల్లి రాజుగౌడ్, పోలీస్ సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కొమురవెల్లి పోలీస్‌స్టేషన్‌లో చేర్యాల సీఐ ఎల్. శ్రీను, కొమురవెల్లి ఎస్సై రాజుగౌడ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొమురవెల్లిలో వైన్స్‌లో పనిచేస్తున్న కామారెడ్డికి చెందిన కంకణాల భరత్‌కుమార్, హైదరాబాద్‌లో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్న కామారెడ్డికి చెందిన చిటికే నాగరాజు, హైదరాబాద్‌లోని ఫతేనగర్ నుంచి గంజాయి తీసుకువచ్చి తన స్నేహితుడు భరత్‌కుమార్‌కు ఇవ్వడంతో పాటు పైసల కోసం కొమురవెల్లికి చెందిన లింగంపల్లి దుర్గయ్యకు గంజాయి ఇవ్వగా ముగ్గురు కలిసి శుక్రవారం గంజాయి సేవిస్తున్న క్రమంలో అదుపులోకి తీసుకొని నాగరాజు నుంచి 40 గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్, భరత్‌కుమార్ నుంచి మొబైల్, దుర్గయ్య వద్ద నుంచి గంజాయి తాగేందుకు తాటి ఆకులతో తయారు చేసిన చిల్లాను స్వాధీనం చేసుకొని రిమాండుకు తరలించినట్లు తెలిపారు. గంజాయి సేవిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్న కొమురవెల్లి ఎస్సై రాజుగౌడ్,సిబ్బందిని సీఐ శ్రీను అభినందించడంతో పాటు త్వరలో రివార్డును అందజేస్తామన్నారు.

మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ నేతల పరామర్శ

కోహెడ, ఆగస్టు16: మండలంలోని ధర్మసాగర్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గోండ రాజేశ్వర్‌రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్, కార్యకర్తలు గవ్వ వంశీధర్‌రెడ్డి, గోండ మహిపాల్, పెండెల ఐలయ్య మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సానుభూతిని తెలిపారు.

మల్లన్నసాగర్ నిర్వాసితులకు న్యాయం చేయాలి

గజ్వేల్, ఆగస్టు 16: సర్వం కోల్పోయిన మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని, పెండింగ్‌లో